

బంట్వారం, ఫిబ్రవరి 11: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమైనా సమస్యలు ఉంటే తెలుపాలని, స్పీకర్ ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు.మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేశం, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి ఆర్థిక చేయూత...



కులకచర్ల, ఫిబ్రవరి 11 : 1992-93 కులకచర్ల ఉన్నత పాఠశాల 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితుడు మొగులోజికి అనారోగ్యంతో కుడికాలు తీసివేయడంతో ఆయనను పలకరించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా యాభై వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పీరంపల్లి రాజు, మాలె కృష్ణయ్యగౌడ్, శ్రీను, సత్యం, మల్లేశం, గోపాల్‌రెడ్డి, ఆనంద్, రాములు, సుధాకర్, మొగులయ్య పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

వికారాబాద్, ఫిబ్రవరి 11: అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం వికారాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి ఆయన భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అతి నిరు పేదలకు మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం ఇస్తామన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందిస్తూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. రెండో విడతలో బండలు కలిగి ఉన్న ఇండ్లను గుర్తించి వారికి కూడా ప్రభుత్వం సాయం చేస్తుందని తెలిపారు. ఇండ్ల కోసం ఎంపిక చేసే లబ్ధిదారుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు, నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. భూమి పూజ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీవో వాసు చంద్ర, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టీఏ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి భూమి పూజ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

### రూ.4.30కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

బంట్వారం/కోటిపల్లి: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కోటిపల్లి మండల పరిధిలోని జిన్నారం, కంకణాలపల్లి, మలచెట్టుపల్లి తండా, రాంపూర్, కొత్తపల్లి, ఎన్నారం, ఎన్కెపల్లి, కరీంపూర్, మోత్కుపల్లి, బార్వాద్, బార్వాతండా, మద్గురుతండా, బీరోల్, నాసన్‌పల్లి గ్రామాల్లో రూ.4.30కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు మహేశ్‌రెడ్డి, శశికుమార్, శ్రీనివాస్, వెంకటరామిరెడ్డి, అయూబాన్సారి, నరసింహారెడ్డి, ఎంపీడీవో డేనియల్, ఏఈ వేణుమాధవ్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం..రూ.ఐదు లక్షల ఆస్తి నష్టం



తాండూరు, ఫిబ్రవరి 11: తాండూరు పట్టణం శివాజీచౌకలోని సానియా సోఫా దుకాణంలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దాదాపు రూ.5 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు మహ్మద్ అబ్దుల్ రహ్మాన్ ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణం వెనుక వ్యర్థాలను కాలిచే సమయంలో ఫర్నీచర్ రిపేర్, సోఫా దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలిసింది. దుకాణంలో ఉన్న రెగ్జిన్ వస్తువులతో పాటు కొత్త, పాత ఫర్నీచర్, సోఫాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. పెద్ద ఎత్తున మంటలు చెల రేగడంతో దుకాణానికి ఆనుకొని ఉన్న వేదిక్ విశిష్ఠ ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. అక్కడే ఉన్న స్థానికులు విద్యార్థులు భయపడకుండా వెనుక వైపు ఉన్న గోడనుంచి జాగ్రత్తగా బయటకు పంపించారు. సమాచారం తెలుసుకున్న వెంటనే స్థానిక పోలీసులతో పాటు ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకుంది. అంతలోపే దుకాణంలో పూర్తిగా వస్తువులు కాలిపోయాయి. ఫైర్ ఇంజన్‌లో నీళ్లు అయిపోవడంతో స్థానికులు ఆందోళనకు దిగారు. యువకులు చుట్టుపక్కల నుంచి బకెట్లతో నీళ్లు తీసుకువచ్చి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

## ఘనంగా రక్తమైసమ్మకు బోనాలు..



తాండూరు రూరల్, ఫిబ్రవరి 11: తాండూరు మండలం, ఓగిపూర్ గ్రామంలో మంగళవారం రక్తమైసమ్మకు మహిళలు బోనమెత్తి, మొక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయి ద్యాల మధ్య బోనాలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మమ్మ, విష్ణువర్ధన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

తాండూరు రూరల్, ఫిబ్రవరి 11: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల కీలకమని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల ఎన్నికల నిర్వహణ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్, వార్డు ఎన్నికలు రాబోతున్నాయని, ఈ ఎన్నికల నిర్వహణ బాధ్యత ఆర్వో, అసిస్టెంట్ ఆర్వోలపై గురుతర బాధ్యత ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు దశలుగా విభజించి నిర్వహిస్తారన్నారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను, గుర్తులను కేటాయించడం, సర్వీసు ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పేపర్లను పంపిణీ చేయడం మొదటి ప్రక్రియ అన్నారు. అనంతరం ఉప సర్పంచ్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం రెండో దశని పేర్కొన్నారు. రిటర్నింగ్ అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నియామకం జరగుతుందన్నారు. రిటర్నింగ్ అధికారి నామినేషన్ల స్వీకరణ, స్వీకరించిన నామినేషన్ల జాబితాను ప్రచురించడం, నామినేషన్ల తిరస్కరించడానికి గల కారణాలను రికార్డు చేయల్సి ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రచురించడం, పోటీచేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం చేయా ల్సి ఉంటుందన్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేం దుకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. అసి స్టెంట్ రిటర్నింగ్ అధికారులు కచ్చితంగా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ఓటర్లుకు స్లిప్పులు జారీ చేయడం, ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం వంటివి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంఈవో వెంకటయ్యగౌడ్, ఆర్వోలు మృత్యుంజయస్వామి, నాగభూషణం, రాములు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

### ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**పరిగి:** స్థానిక ఎన్నికలు సక్రమంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర సూచించారు. పరిగి నియోజకవర్గంలోని అయిదు మండలాల స్టేజ్ వన్, స్టేజ్ టు ఆఫీసర్లకు మండలంలోని నస్కల్ రైతు వేదికలో మంగళవారం స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించిన శిక్షణ ఇచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పరిగి, పూడూరు మండలాలు, మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు దోమ, కులకచర్ల, చౌడాపూర్ మండలాల స్టేజ్ వన్, స్టేజ్ టు ఆఫీసర్‌లకు జిల్లా టీవోటీలు ఎం.గోపాల్, ఎం.అంజయ్య, బి.కృష్ణారెడ్డిలు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించాల న్నారు. ఇందుకు సంబంధించి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీపీవో జయసుధ, పరిగి ఎంపీడీవో కరీం, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్‌స్టేషన్ల వివరాలు విడుదల

తాండూరు రూరల్, ఫిబ్రవరి 11: తాండూరు మండలంలోని 33 గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల పదవులుకు నామినేషన్లు వేసేందుకు 10 కేంద్రాలను అధికారులు ప్రకటించారు. 1. కోట బాసు పల్లి కేంద్రంలో కోటబాసుపల్లి, మిట్టబాసుపల్లి, గుంతబాసుల్లి, ఐనెల్లి 2.మల్కాపూర్ కేంద్రంలో మల్కాపూర్, సంగంకలాన్, కొత్లాపూర్ కుర్దు 3. జినుగుర్తి కేంద్రంలో జినుగుర్తి, సంకిరెడ్డిపల్లి, గుండ్లమడుగుతండా, ఉద్దండాపూర్ 4. సిరిగిరిపేట కేంద్రంలో సిరిగిరిపేట, అల్లాపూర్, వీరారెడ్డిపల్లి, రాంపూర్ మీదితండా 5. బెల్కటూర్ కేం ద్రంలో బెల్కటూర్, చంద్రవంచ, చిట్టిఘనాపూర్, ఓగిపూర్ (6. గౌతాపూర్‌లో గౌతాపూర్, చెన్‌గేష్‌పూర్, ఎల్మకన్నె, బిజ్వార్ 7.చెంగోల్ కేంద్రంలో చెంగోల్, చింతామణిపట్టణం, పర్వతాపూర్, 8. అంతారం కేంద్రంలో అంతారం, అంతారంతండా, ఖాంజాపూర్, 9. నారా యణపూర్ కేంద్రంలో నారాయణపూర్,గోనూర్, వీర్‌శెట్టిపల్లి, 10. కరణ్‌కోట కేంద్రాల్లో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు పదవులకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు అధికారులు ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

### కులకచర్ల మండలంలో..

**కులకచర్ల:** కులకచర్ల మండలానికి చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీలకు సంబంధించిన పోలింగ్‌స్టేషన్ల వివరాలను విడుదల చేసినట్లు కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. మొత్తం 12 ఎం పీటీసీ స్థానాలకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పటేల్‌చెరువుతండా ఎంపీటీసీ స్థానంలో రెండు పోలింగ్ కేంద్రాలు, దాస్య నాయక్ తండా లోఒక పోలింగ్ కేంద్రం, బోట్యనాయక్‌తండాలో ఒక పోలింగ్ కేం ద్రం, అల్లాపూర్‌లో రెండు పోలింగ్ కేంద్రాలు, ముజాహిద్‌పూర్ ఎంపీటీసీ స్థానంలో 4పోలింగ్ కేంద్రాలు, రాంరెడ్డిపల్లిలో ఒక పోలింగ్ కేంద్రం, కాముని‌పల్లి టీసీలోరెండు పోలింగ్ కేంద్రాలు, చాపలగూడెం లో ప్రాథమిక పాఠశాల భవనంలోఒక పోలింగ్ కేంద్రం, ఎత్తుకాల్వ తండాలో ఒక నోలింగ్ కేంద్రం, పీరంపల్లిలో ఒక పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిర్మలాపూర్ ఎంపీటీసీ స్థానంలో రెండు పోలింగ్ స్టేషన్లు, బండమీదితండా పాఠశాలలో ఒక పోలింగ్ స్టేషన్, లాల్‌సింగ్‌తండాలోఒక పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. కులకచర్ల ఎంపీటీసీ స్థానంలో బాలుర ఉన్నత పాఠశాలలో 6 పోలింగ్ స్టేషన్లు చేశారు.



కులకచర్ల : పోలింగ్ కేంద్రాలను విడుదల చేస్తున్న ఎంపీడీవో

బండవెల్కిచర్ల ఎంపీటీసీ స్థానంలో బండవెల్కిచర్ల ప్రాథమిక పాఠశాలలో 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా సాల్వీడ్ ఎంపీ టీసీ స్థానంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఎర్రగో వింద్ తండాలో పాఠశాల భవనంలోఒక పోలింగ్ కేంద్రం, హన్మ్య నాయక్‌తండాలో పాఠశాల భవనంలోఒక పోలింగ్ కేంద్రం, దీప్లనా యక్‌తండాలో ఒక పోలింగ్ కేంద్రంలో చేసినట్లు తెలిపారు. చెల్లా పూర్‌లో ఎంపీటీసీ స్థానంలో ప్రాథమిక పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, రాంనగర్‌లో ప్రాథమిక పాఠశాలలో ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ఘనాపూర్ ఎంపీటీసీ స్థానంలో ప్రాథమిక పాఠశాల ఘనాపూర్‌లో రెండు పోలింగ్ స్టేషన్లు, బొంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో రెండు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. అంతారం ఎంపీటీసీ స్థానంలో పెద్ద అంతారం ప్రాథమిక పాఠశాలలో ఒక పోలింగ్ స్టేషన్‌ను, చిన్న అంతారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక పోలింగ్ స్టేషన్‌ను, చెరువుముందలితండా(ఎ) పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం, బిందెంగడ్డతండాలో ప్రాథమిక పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం, ఇప్పాయిపల్లి ఎంపీటీసీ స్థానంలో మూడు పోలింగ్ కేంద్రాలు, రాంపూర్‌లో రెండు పోలింగ్ కేంద్రాలు, కుస్మసముద్రం ఎంపీటీసీ స్థానంలో రెండు పోలింగ్ కేంద్రాలు. చెరువు ముందలి తండా(కె)లో రెండు పోలింగ్ కేంద్రాలు, గోరిగడ్డతండాలో ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టపహాడ్ ఎంపీటీసీ స్థానంలో 3 పోలింగ్ కేంద్రాలను, అనంతసాగర్‌లో ఒక పోలింగ్ కేంద్రాన్ని పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

## కరెంటు సరఫరాలో అంతరాయం

పరిగి, ఫిబ్రవరి 11: 33కేవీ విద్యుత్ కొత్తలైన్ పనుల వల్ల బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరిగి మండలంలోని మాదారం, పేటమాదారం, రంగాపూర్, బసిరెడ్డిపల్లి, నజీరాబాద్, న్యామత్‌నగర్, రంగాపూర్‌తాండ, పరిగిలోని సన్‌సిటీ కాలనీ, జయంతినగర్, కేఆర్ఆర్ కాలనీ, ఎస్ఆర్ఐ కాలనీ, మధురానగర్‌కాలనీ, లక్ష్మీనగర్, ఆర్‌టీసీ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హరిక్రిష్ణ తెలిపారు.

### జేఈఈ మెయిన్స్‌లో 99.99



పరిగి, ఫిబ్రవరి 11: జేఈఈ మెయి న్స్‌లో పరిగికి చెందిన కె.ప్రణవ్ తేజ్ 99.99 ఎన్‌టీఏ స్కోర్ సాధించడం గమనార్హం. జేఈఈ మెయిన్స్ ఫలితా లను విడుదల చేయగా పరిగి లోని టీచర్స్‌కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు కె.గౌరీశంకర్ కుమారు డు కె.ప్రణ వ్‌తేజ్ 99.99 ఎన్‌టీఏ స్కోర్ సాధిం చారు. ఉత్తమ ఫలితాన్ని సాధిం చిన ప్రణవ్ తేజ్‌ను తల్లిదండ్రులు అభినందించారు.

### కుక్కల దాడిలో 9 మందికి గాయాలు

యాలాల, ఫిబ్రవరి11: వీధి కుక్కల దాడిలో 9 మందికి గాయాలైన సంఘటన తాండూరు పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... తాండూరు పట్టణం తులసీ నగర్‌లో ఉదయం అకస్మాత్తుగా వీధి కుక్కలు స్థానికులపై దాడి చేశాయి. ఈ దాడిలో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకొన్న సిబ్బంది దాడికి పాల్ప డిన వీధి కుక్కను అదుపులోకి తీసుకొ న్నారు. క్షతగాత్రులను స్థానికులు తాం దూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

### రోడ్డు పనులు ప్రారంభం

బంట్వారం, ఫిబ్రవరి 11 : ప్రతి గ్రామానికి మౌలిక వసతులే ప్రధానమని ఏఎంసీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులు రూ.5 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ రూ.15 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు.

## సామాజిక బాధ్యతగా అభివృద్ధి పనులు



పూడూరు, ఫిబ్రవరి 11: సామాజిక బాధ్యతలో భాగంగా తమవంతు ఆర్థిక సహకారంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పలు మౌళిక వసతులు కల్పిస్తునట్లు సైబేజ్ ఆశ సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటీవ్ సి.ఎస్.ఆర్ అనపురపు సురేశ్ పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండలం సోమన్‌గుర్తి గ్రామంలో రూ.7లక్షలు, దేవనోనిగూడ లో రూ.6లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక నాయకులు సీతా రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బుచ్చన్నలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు మాజీ సర్పంచ్ సంధ్య భాస్కర్‌రెడ్డి, నారాయణ, విశ్వనాథం, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, మహేశ్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నవాబుపేట, ఫిబ్రవరి11: మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌లో వంట చేయడానికి హెడ్ కుక్ పోస్ట్ ఖాళీగా ఉందని అందుకు సంబంధించి నేటి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో అబ్దుల్ రహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల హాస్టల్‌లో ఉన్న హెడ్ కుక్ పోస్టును భర్తీ చేయాలనే జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు. హెడ్ కుక్ పోస్టుకు 10వ తరగతి చదువుకున్న మహిళ అయి ఉండాలని వచ్చిన దరఖాస్తులలో అర్హతను బట్టి ఎంపీక చేసిన అనంతరం కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ శ్రీలతకు జాయినింగ్ కోసం ఆదేశాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోస్టు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 20వ తేదీ వరకు అవకాశం ఉంటుందని దరఖాస్తు చేసుకునే మహిళలకు 25నుంచి 55 సంవత్సరాల వయస్సు ఉండాలని ఆయన తెలిపారు. దరఖాస్తులతో పాటు ఏమైనా సందేహాలు ఉంటే ఎంఈవో కార్యాలయంలో సంప్రదిం చాలని ఎంఈవో రహమాన్ తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

కులకచర్ల, ఫిబ్రవరి 11 : ఈ నెల 13 నుంచి 15వరకు చౌడాపూర్ మండల పరిధిలోని మక్తవెంకటాపూర్ గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్, మరియమ్మ యాడి దేవాలయాల ప్రారంభోత్సవాలు, విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటి సభ్యులు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో భక్తులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు హాజరుకావాలని అన్నారు. పురోహితుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలి పారు. భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



తాండూరు రూరల్, ఫిబ్రవరి 11 : ఇంటిని, ఇంటి పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలని, అపరిశుభ్రత కారణంగా అనేక సమస్యలు ఎదురవుతాయని అధికారులు నీతులు వల్లిస్తూ ఉంటారు. కానీ అధికారుల కార్యాలయాల్లోనే చెత్తచెదారం పేరుకుపోయింది. తాండూరు ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరం పక్కనే చెత్త, చెదారం పారవేశారు. గతంలో ఎంపీటీసీ ఎన్నికల్లో వాడిన సామగ్రిని ఓ చోట వేశారు. మంగళవారం జరిగిన ఎన్నికల శిక్షణకు వచ్చిన అధికారులు చెత్త, చెదారాన్ని చూసి అవక్కయ్యారు.

## తాండ్ర కుమార్ వర్ధంతి ని జయప్రదం చేయండి



వికారాబాద్, ఫిబ్రవరి 11 : యంసీపీఐ(యూ) పొలిట్ బ్యూరో సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర కుమార్ 3వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు జరుగు కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతీనగర్‌లో కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 14న మొదటి రోజు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మియాపూర్ క్రాస్ రోడ్డు వద్దగల తాండ్ర కుమార్ భారీ స్తూపం నుంచి టేకు నరసింహ నగర్ వరకు ర్యాలీ ఉంటుందని, టేకు నరసింహనగర్ లో కామ్రేడ్ తాండ్ర కుమార్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని, అనంతరం సభ జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమానికి యంసీపీఐ(యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, బీఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు హాజర వుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు యం.రామ్‌చందర్,అమృతమ్మ , కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ వెంకటాచారి అన్నారు. సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా మంగళవారం 'సైబర్ నేరాలు-సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం' అనే అంశంపై ఎన్ఐసీ అధికారి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు, అధికారులు, సిబ్బంది సైబర్ నేరాలు, ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఐటీ విభాగం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ రాష్ట్ర యూనియన్

## వైస్‌ప్రెసిడెంట్‌గా పైలు నర్సింహులు



మర్పల్లి, ఫిబ్రవరి 11 : తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ రాష్ట్ర యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా మర్పల్లి మండల కేంద్రానికి చెందిన పైలు నర్సింహులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, డాక్టర్ శాంతి కుమార్ నర్సింహులుకు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలున్న వారిని మినహాయించాలి



యాలాల, ఫిబ్రవరి11: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు వేసే స్టేజ్1, స్టేజ్2 డ్యూటీల నుంచి ఆరోగ్య సమస్యలతో సతమతమౌతున్న వారికి మినహాయింపు ఇవ్వాలని కోరినట్లు పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మరకు మంగళవారం ఎంపీడీవో పుష్పలీలకు మెమోరాండం సమర్పించారు.



పరిగి, ఫిబ్రవరి 11 : పరిగి మండలం మిట్టకోడూర్ గ్రామంలో శ్రీ మాణిక్య ప్రభువుల జయం తి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం 9.15 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి పూజ, శ్రీ ప్రభువుల వారి యజ్ఞము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యజ్ఞంలో మాజీ సర్పంచ్‌లు జగదీశ్వర్, జయలక్ష్మి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Vadla Suresh S/o Vadla Ananthaiah, aged 23 years, Occ: Business, R/o H.No.2-6, Dadapur Village, Doma Mandal, Vikarabad Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకొనుటకై దరఖాస్తు చేసుయున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చు ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:** All that the part & Parcel of Residential House bearing No.2-41 old,2-157 new, an extent 72.92 Sq. yards, RCC roof plinth area 630 Sq.fts., ground floor,situated within the limits of Dadapur Village, Doma Mandal, Vikarabad Dist.,

**Bounded by: East :** CC road, **West:** House of Mohd. Modin, **North:** House of Rehana Begum, **South:** House of Vadla Anjilaiah.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760